# సినిమా



## ఆ సినిమాలో నటించి తప్పు చేశాను..

అమలా పాల్.. సినీప్రియులకు పరిచయం అక్కర్లేని పేరు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగులో ఇద్దరమ్మాయిలతో.. నాయక్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. విభిన్న కంటెంట్ చిత్రాలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే దర్శకుడిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. కానీ కొన్నాళ్లకే విడాకులు తీసుకుంది. ఆ తర్వాత తిరిగి సినిమా రంగంలోకి అడుగుపెట్టినప్పటికీ అంతగా అవకాశాలు రాలేదు. కొన్నాళ్ల క్రితమే తన స్నేహితుడిని వివాహం చేసుకుని సినిమాలకు దూరమైంది. ప్రస్తుతం ఆమెకు బాబు ఉన్నాడు. గతంలో అమలా పాల్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు మళ్లీ వైరలవుతున్నాయి.అమలా పాల్ కెరీర్‌లో అత్యంత కష్టతరమైన సినిమాల్లో సింధు సమవేలి చిత్రం ఒకటి. ఈ మూవీ అప్పట్లో వివాదాలకు కారణమైంది. ఇందులో ఆమె పోషించిన బోల్డ్ పాత్ర పై విమర్శలు వచ్చాయి. సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన తొలినాళ్లలో తాను నటించిన సింధు సమవేలి సినిమా గురించి మాట్లాడింది అమలా పాల్. “ఆ సినిమాలో నటించడం ద్వారా నేను తప్పు చేశాను. ఆ సమయంలో నాకు 17 ఏళ్లే. దర్శకుడు చెప్పినది విన్నాను. తర్వాత నా తప్పు నాకు అర్థమైంది. ఆ తర్వాత అలాంటి పాత్ర ఎప్పటికీ చేయకూడదని అర్థమైంది. సినిమాల్లో చాలా నేర్చుకుంటాము. ఆ సినిమా విడుదలైనప్పుడు నాకు చాలా భయం వేసింది, దానికి నెగిటివ్ కామెంట్స్ వచ్చాయి. ఆ సినిమా చూసిన తర్వాత నాన్న కూడా బాధపడ్డాడు. ఈ సినిమా తన కెరీర్‌ని, వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేసిందని ఆయన అన్నారు” అంటూ చెప్పుకొచ్చింది.ప్రస్తుతం అమలా పాల్ సినిమాలకు దూరంగా ఉంటుంది. కానీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తన కొడుకు ఫోటోస్ షేర్ చేస్తుంది. అలాగే గ్లామర్ ఫోటోషూట్లతో నెటిజన్లను ఆకట్టుకుంటుంది.





## జీడిపప్పు ధర ఎందుకు అందనంత ఎత్తులో ఉంటుందో తెలుసా?

చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు దాదాపు అన్ని వయసుల వారు జీడిపప్పు ఇష్టంగా తింటారు. ఎందుకంటే ఇవి రుచికి భలేగా ఉంటాయి. వీటితో పలు రుచికరమైన వంటకాలు కూడా తయారు చేస్తారు. జీడిపప్పు కొంచెం ఖరీదైన డ్రై ఫ్రూట్స్. 1 కిలో జీడిపప్పు ధర రూ.వెయ్యి కంటే ఎక్కువగానే ఉంటుంది. జీడిపప్పును పండించడం నుంచి మార్కెట్‌కు తీసుకురావడం వరకు ఈ ప్రక్రియ చాలా సుదీర్ఘమైనది. జీడిపప్పు సాగు చాలా సవాలుతో కూడుకున్నది. అందుకే జీడిపప్పుకు మార్కెట్లో ఖరీదు ఎక్కువ. పైగా జీడిపప్పు చెట్లు ఫలాలను ఇవ్వడానికి చాలా ఏళ్లు పడతాయి. అలాగే, జీడిపప్పు చెట్లు ఉష్ణమండల వాతావరణంలో మాత్రమే అధిక దిగుబడిని ఇస్తాయి. దీనికి తేమ, వేడి, సకాలంలో వర్షపాతం అవసరం. వాతావరణంలో చిన్న మార్పులు కూడా పంటను ప్రభావితం చేస్తాయి. అలాగే జీడిపప్పు పండులో ఒకే ఒక విత్తనం ఉంటుంది. దీని అధిక ధరకు ఇది కూడా ఒక కారణమే.జీడి పంట అంత సులువుకాదు

ఇక పంట తర్వాత, జీడిపప్పును శుభ్రపరచడం, ఎండబెట్టడం, వేయించడం, ప్యాకేజింగ్ చేయడం వంటి అనేక ప్రాసెసింగ్ దశలు ఉంటాయి. జీడిపప్పు పెంకు గట్టిగా ఉండటమే కాకుండా విషపూరితమైనది కూడా. జీడిపప్పు పెంకులో అనే కాస్టిక్ ఆయిల్ ఉంటుంది. దీన్ని తాకితే చర్మాన్ని కాల్చేస్తుంది. అందువల్ల, జీడిపప్పు పరిశ్రమలో ఉన్నవారు, కార్మికులు దానిని ప్రాసెస్ చేయడంలో చాలా కష్టపడుతుంటారు. అలాగే దీని ప్రాసెసింగ్ ఖర్చు కూడా ఖరీదైనది. కోత, విత్తనాలు తీయడం, పొట్టు తీయడం నుంచి ప్యాకేజింగ్ వరకు జీడిపప్పును తయారు చేయడంలో అనేక దశలు ఉంటాయి. మొత్తం ప్రక్రియకు చాలా సమయం పడుతుంది. అందువల్ల, నైపుణ్యం కలిగిన కార్మికులకు డిమాండ్ ఉంటుంది.

అధిక డిమాండ్, తక్కువ ఉత్పత్తి

ప్రపంచవ్యాప్తంగా జీడిపప్పుకు భారీ డిమాండ్ ఉంది. పండుగలలో, స్వీట్లు తయారు చేయడానికి, వంట కోసం జీడిపప్పును విస్తృతంగా ఉపయోగిస్తారు. కానీ దేశీయ జీడిపప్పు ఉత్పత్తి.. డిమాండ్ ఉన్నంత వేగంగా పెరగడం లేదు. ఈ డిమాండ్-సరఫరా అంతరమే ధర పెరుగుదలకు కారణం. అధిక డిమాండ్,పరిమిత సరఫరా కారణంగా డిపప్పు చాలా ఖరీదైనదిగాగా ఎంచబడుతుంది. గ్రేడ్ జీడిపప్పును పెద్ద మొత్తంలో విదేశాలకు సైతం రవాణా చేస్తారు.గ్రేడింగ్

జీడిపప్పును ఒలిచి వేయించిన తర్వాత వాటిని పరిమాణం, నాణ్యత, ఆకారం ఆధారంగా క్రమబద్ధీకరిస్తారు. ఈ ప్రక్రియకు చాలా నైపుణ్యం కలిగిన శ్రమ అవసరం. ఇందులో పగలని జీడిపప్పులు చాలా ఖరీదైనవి. పగిలిన జీడిపప్పు ధర కొంచెం తక్కువగా ఉంటుంది.

నిల్వ, రవాణా ఖర్చులు

గాలి చొరబడని ప్యాకేజింగ్, కోల్డ్ స్టోరేజ్, సురక్షిత రవాణా కూడా గణనీయమైన ఖర్చులను కలిగి ఉంటాయి. ఈ అంశం చివరికి జీడిపప్పు ధరను ప్రభావితం చేస్తుంది. అనేక దేశాల నుంచి ముడి జీడిపప్పును మన దేశం దిగుమతి చేసుకుంటుంది. వీటిలో ఆఫ్రికన్ దేశాలు గణనీయమైన వాటాను కలిగి ఉన్నాయి. అంతర్జాతీయ ధరలలో హెచ్చుతగ్గులు, రవాణా ఖర్చులు, కంటైనర్ ఛార్జీలు, లాజిస్టిక్స్ అన్నీ జీడిపప్పు ధరలను నేరుగా ప్రభావితం చేస్తాయి.



## నెల రోజుల పాటు రోజూ గుడ్డు తింటే..

మార్కెట్లో గుడ్డు ధరలు ఆకాశానికి అంటుతున్నాయి. దీంతో చాలా మంది గుడ్డుకు బదులు ఇతర ప్రొటీన్ ఫుడ్ తినేందుకు ఆసక్తి చూపుతున్నారు. కానీ గుడ్డులోని పోషకాలు ఇతర ఏ ఆహారాలు భర్తీ చేయలేవు. గుడ్లలో ప్రోటీన్, విటమిన్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని ప్రతిరోజూ క్రమం తప్పకుండా నెల పాటు తింటే శరీరంలో పెద్ద మార్పు కనిపిస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. గుడ్డు తినడం వల్ల శరీరానికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.. గుడ్లలో అత్యధిక మొత్తంలో ప్రోటీన్ ఉంటుంది. ఇవి ప్రోటీన్‌కు మంచి వనరు. ప్రతిరోజూ గుడ్లు తింటే శరీరం బలంగా శక్తివంతంగా మారుతుంది. దీంతో శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయి. గుడ్లలో ఉండే కోలిన్ మెదడుకు మంచిది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. ఇది ఏకాగ్రతను పెంచడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది. గుడ్లలో లుటిన్, జియాక్సంతిన్ అనే అంశాలు ఉంటాయి. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

## చిచ్చు రేపిన గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్.

భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పనితీరుపై మరోసారి చర్చ మొదలైంది. సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ 0-2 తేడాతో ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో, బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి) గంభీర్ వైఖరి పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం.


పత్రికా సమావేశంలో వ్యాఖ్యలపై అసహనం..

ఇటీవల కోల్‌కతా టెస్టు అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో గంభీర్ మాట్లాడిన తీరు బీసీసీఐ అధికారులకు నచ్చలేదని తెలుస్తోంది. ముఖ్యంగా పిచ్‌ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. బహిరంగంగా జట్టు ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు చెప్పినప్పటికీ, ఆయన మాటల్లో కనిపించిన అసహనం, పొంతన లేని సమాధానాలు బీసీసీఐ పెద్దలకు రుచించలేదని హిందుస్థాన్ టైమ్స్ నివేదిక పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలు జట్టులో అనవసరమైన గందరగోళాన్ని సృష్టిస్తున్నాయని బోర్డు భావిస్తోంది.

రాహుల్ ద్రవిడ్, రవి శాస్త్రి హయాంలో సొంతగడ్డపై భారత్ అద్భుత విజయాలు సాధించింది. కానీ గంభీర్ కోచింగ్‌లో టీమిండియా వరుసగా హోమ్ సిరీస్‌లను కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆల్ రౌండర్ల కోసం స్పెషలిస్ట్ బ్యాటర్లు, బౌలర్లను పక్కన పెట్టే గంభీర్ వ్యూహాలను మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. ఈ ప్రయోగాలు టెస్టు క్రికెట్‌కు కావాల్సిన స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

టీ20 వరల్డ్ కప్ కీలకం..

ప్రస్తుతానికి గంభీర్‌కు బీసీసీఐ మద్దతు ఉన్నప్పటికీ, పరిస్థితి ఎప్పుడైనా మారవచ్చని నివేదికలు చెబుతున్నాయి. 2026 ఆగస్టు వరకు భారత్‌కు మరో హోమ్ టెస్టు సిరీస్ లేదు. అయితే, 2026లో జరగనున్న టీ20 వరల్డ్ కప్‌లో జట్టు ప్రదర్శన గంభీర్ భవిష్యత్తును నిర్ణయించనుంది. వైట్-బాల్ క్రికెట్‌లో ఆయనకు ఉన్న రికార్డు కారణంగా ప్రస్తుతానికి టెస్టు కోచ్‌గా కొనసాగిస్తున్నా, వరల్డ్ కప్‌లో విఫలమైతే మాత్రం ఆయనపై వేటు పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



## క్రికెట్ నుంచి కబడ్డీ వరకు..

భారతీయ క్రీడారంగం ఒక కొత్త లయను సంతరించుకుంది. దశాబ్దాలుగా ఉన్న అడ్డంకులను బద్దలు కొడుతూ, భారతీయ మహిళలు ఇప్పుడు గ్లోబల్ ఎరీనాలో తమదైన ముద్ర వేస్తున్నారు. ఒకప్పుడు అవకాశాల కోసం ఎదురుచూసిన వారు, నేడు అవకాశాలను సృష్టించుకుంటూ “మేం ఎవరికీ తీసిపోం” అని నిరూపిస్తున్నారు. కష్టాలను కీర్తి కిరీటాలుగా మార్చుకుంటున్న మన క్రీడాకారిణుల విజయ ప్రస్థానం ఇది.

క్రికెట్ మైదానంలో కొత్త చరిత్ర (ఐసీసీ %ు% బ్లైండ్ క్రికెట్)..

భారత మహిళల క్రికెట్ జట్టు చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకుంది. ఐసీసీ ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2025ను గెలుచుకోవడం ద్వారా భారత మహిళల జట్టు విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయం కోట్లాది మంది అభిమానుల కలలను నిజం చేయడమే కాకుండా, రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిచ్చింది.మరోవైపు, వైకల్యం శరీరానికే కానీ సంకల్పానికి కాదని నిరూపిస్తూ, భారత అంధ మహిళల క్రికెట్ జట్టు (%దీశ్రీఅఅస ఔశీఎవఅ%'%ం జతీఱషసెవ్ ఎఘుఎ%) టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడింది. చీకటిని చీల్చుకుంటూ వారు సాధించిన ఈ వెలుగు జిలుగుల విజయం దేశం గర్వపడేలా చేసింది.

బాక్సింగ్ రింగ్‌లో పసిడి పంచ్‌లు..

బాక్సింగ్ రింగ్‌లో భారతీయ మహిళలు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. తెలంగాణ తేజం నిఖత్ జరీన్, 51 కేజీల విభాగంలో వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్‌లో విజయం సాధించి మరోసారి తన సత్తా చాటింది. ఆమె పంచ్ పవర్ ముందు ప్రత్యర్థులు నిలవలేకపోయారు.

అలాగే, 80ం కేజీల విభాగంలో నుపూర్ షెరాన్ వరల్డ్ బాక్సింగ్ కప్ గెలిచి సంచలనం సృష్టించగా, 70 కేజీల విభాగంలో అరుంధతి స్వర్ణ పతకాన్ని (%+శీశ్రీస%) సాధించి భారత కీర్తి పతాకని రెపరెపలాడించింది.

కబడ్డీతోపాటు ఇతర క్రీడల్లోనూ ఆధిపత్యం..

మట్టిలో పుట్టిన మన క్రీడ కబడ్డీలో భారత ఆధిపత్యం కొనసాగుతోంది. భారత మహిళల కబడ్డీ జట్టు ప్రపంచకప్‌లో విజేతగా నిలిచి, ఈ క్రీడలో తమకు ఎదురులేదని మరోసారి చాటిచెప్పింది.

స్నూకర్ ప్రపంచంలోనూ భారత్ పేరు మారుమోగింది. అనుపమ రామచంద్రన్, వరల్డ్ స్నూకర్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. పురుషుల ఆధిపత్యం ఎక్కువగా ఉండే ఈ క్రీడలో ఆమె విజయం ఎంతోమందికి ప్రేరణగా నిలిచింది.

పారా స్పోర్ట్స్, ఫిట్‌నెస్ రంగంలోనూ అద్భుతాలు..

విధి విసిరిన సవాలును చిరునవ్వుతో స్వీకరించి, పారా ఆర్చరీలో (విలువిద్య) శీతల్ దేవి వరల్డ్ పారా ఛాంపియన్‌గా నిలిచారు. చేతులు లేకపోయినా, కాళ్లతో బాణాన్ని సంధించి లక్ష్యాన్ని ఛేదించే ఆమె నైపుణ్యం ప్రపంచాన్ని అబ్బురపరిచింది.

ఫిట్‌నెస్, బాడీబిల్డింగ్ రంగంలో, మిస్ జ్యోత్స్న వెంకటేష్ నాయుడు సరికొత్త రికార్డు నెలకొల్పారు. యూఏఈ (%ఖాూజు%)లో జరిగిన ఐసీఎన్ (%×జచీ%) వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె గోల్డ్ మెడల్ సాధించి మొదటి స్థానంలో నిలిచారు.






Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com